పోలింగ్ సమయం పెంపు

ఖిలావరంగల్, మే 5 : లోక్‌సభ ఎన్నికల్లో పోలింగ్ సమయాన్ని గంట పెంచుతూ కేంద్ర ఎన్నికల సంఘం ఉత్తర్వులు జారీ చేసిందని వరంగల్ లోక్‌సభ ఎన్నికల రిటర్నింగ్ అధికారి పీ ప్రావీణ్య అన్నారు. వరంగల్ కలెక్టరేట్‌లో ఆదివారం సాధారణ ఎన్నికల పరిశీలకుడు బండారి స్వాగత్ రణ్వీర్ చంద్ సమక్షంలో వివిధ రాజకీయ పార్టీల ఆధ్వర్యంలో రెండు అసెంబ్లీ నియోజకవర్గాల ఈవీఎంల రెండో ర్యాండమైజేషన్ పూర్తి చేశారు. వేసవిని దృష్టిలో పెట్టుకుని వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గంలోని స్టేషన్‌ఘన్‌పూర్, పాలకుర్తి, పరకాల, వరంగల్ పశ్చిమ, వరంగల్ తూర్పు, వర్ధన్నపేట అసెంబ్లీ సెగ్మెంట్లలో ఉదయం 7 నుంచి సాయంత్రం 6 గంటల వరకు, భూపాలపల్లి నియోజకవర్గంలో ఉదయం 7 నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ నిర్వహించనున్నట్లు వెల్లడించారు.

ఈవీఎంల కమిషనింగ్ పూర్తి చేయండి

కాశీబుగ్గ : పొరపాట్లకు తావులేకుండా ఈవీఎంల కమిషనింగ్ పూర్తి చేయాలని ఎన్నికల అధికారి, కలెక్టర్ ప్రావీణ్య సూచించారు. ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ ప్రాంగణంలోని గోదాముల్లో వరంగల్‌తూర్పు, వర్ధన్నపేట నియోజకవర్గాల ఈవీఎంలు, వీవీప్యాట్స్, సీయూ కమిషనింగ్ ప్రక్రియను కేంద్ర ఎన్నికల సాధారణ పరిశీలకుడు బండారి స్వాగత్ రణ్వీర్‌చంద్‌తోపాటు కలెక్టర్ ప్రావీణ్య ఆదివారం పరిశీలించారు. కార్యక్రమంలో అధికారులు అశ్విని తానాజీ వాకడే, సిదం దత్తు, మహ్మద్ ఇక్బాల్, నాగేశ్వర్‌రావు, విజయ్ పాల్గొన్నారు.

లోగోను ఆవిష్కరిస్తున్న కలెక్టర్లు సిక్తాపట్నాయక్, ప్రావీణ్య, నీపీ

ఓటర్లను చైతన్య పర్చేందుకు 5కే రన్

పాల్గొన కలెక్టర్లు సిక్తా పట్నాయక్, ప్రావీణ్య, గ్రేటర్, పోలీస్ కమిషనర్లు అశ్విని, అంబర్ కిశోర్ ఝా

హనుమకొండ చౌరస్తా, మే 5 : వరంగల్, హనుమకొండ జిల్లాల ఎన్నికల అధికారుల ఆధ్వర్యంలో స్వీప్ కార్యక్రమంలో భాగంగా జేఎన్ఎస్ నుంచి హనుమకొండ కలెక్టరేట్ వరకు ఓటర్లను చైతన్య పర్చేందుకు 5కే రన్ నిర్వహించారు. కలెక్టర్లు ప్రావీణ్య, సిక్తా పట్నాయక్, సీపీ అంబర్ కిశోర్ ఝా, కేంద్ర ఎన్నికల సాధారణ పరిశీలకులు బండారి స్వాగత్ రణ్వీర్ చంద్, వ్యయ పరిశీలకులు దిలీబన్, ధీరజ్‌సింగా, ఎన్పీడీసీఎల్ సీఎండీ వరుణ్‌రెడ్డి, జీడబ్ల్యూఎంసీ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే, అదనపు కలెక్టర్లు రాధికాగుప్తా, సంధ్యారాణి, ట్రైనీ ఐపీఎస్ శుభం, కేయూ వీసీ తాటికొండ రమేశ్, నిట్ డైరెక్టర్ బిద్యాధర్ సుబుధి, డీసీపీ అబ్దుల్ బారి, ప్రజలు పాల్గొన్నారు. పౌరుడి అస్థిత్వానికి ప్రతీక ఓటు అని, ప్రపంచ స్థితిగతులను మార్చే శక్తి ఓటుకు ఉన్నదని కలెక్టర్ ప్రావీణ్య అన్నారు. యువ ఓటర్లు ఓటు హక్కును తప్పకుండా వినియోగించుకోవాలని కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. ఈ సందర్భంగా పోలింగ్‌కు సంబంధించిన సందేహాలను స్కాన్ చేసి నివృత్తి చేసుకునేందుకు ఓటర్ బడ్డీ లోగోను ఆవిష్కరించారు. అనంతరం ఓటు కచ్చితంగా వేస్తామని ప్రతిజ్ఞ చేయించారు. రన్‌లో గెలుపొందిన విజేతలకు మెడల్స్, ప్రశంసాపత్రాలు అందించారు.

రోగులకు ఆధునిక వైద్య సేవలు అందించాలి

పోచమ్మమైదాన్, మే 5: మారుతున్న జీవన పరిస్థితులకు అనుగుణంగా రోగులకు ఆధునిక వైద్య సేవలు అందించాలని కాళోజీ నారాయణరావు హెల్త్ వర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ సంధ్యారాణి అన్నారు. ఐఎంఏ వరంగల్ ఆధ్వర్యంలో 'గుండె వ్యాధులు-నూతన చికిత్స విధానాలు' అంశాలపై సీపీడీ కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఆమె మాట్లాడుతూ వైద్యులకు నూతన చికిత్స విధానాలపై అవగాహన కల్పించేందుకు కార్యక్రమాలు నిర్వహిస్తున్న ఐఎంఏ ప్రతినిధులను అభినందించారు. డాక్టర్ అన్వర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు డాక్టర్ అశోక్‌రెడ్డి, గుండె వైద్య నిపుణులు దినేశ్, మమతా రెడ్డి, షఫి, రామకృష్ణారెడ్డి, భగీరత్, మాధవి భోగల్, అనిల్, ఫణీంద్ర నూతన వైద్య చికిత్సలను వివరించారు. ఐఎంఏ కార్యదర్శి బింగి శ్రీనివాస్, కోశాధికారి దిడ్డి శ్రవణ్‌కుమార్, ఉపాధ్యక్షులు వెంకటస్వామి, తెలుగు రామకృష్ణ పాల్గొన్నారు.

కరీమాబాద్ : 32వ డివిజన్‌లో కారుగుర్తుకు ఓటు వేయాలని కోరుతున్న బీఆర్ఎస్ నాయకులు

ఐనవోలు : పెరుమాండ్లగూడెంలో ప్రచారం చేస్తున్న సొసైటీ వైస్ చైర్మన్ చందర్‌రావు, మాజీ సర్పంచులు స్వామి, కొంరయ్య

ధర్మసాగర్ : మల్లక్‌పల్లెలో ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మునిగెల రాజు ముదిరాజ్

గీసుగొండ : ధర్మారం గ్రామంలో ఇంటింటా ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

బీఆర్ఎస్ గెలుపు కోసం ఇంటింటా ప్రచారం

కరీమాబాద్/వర్ధన్నపేట/ఐనవోలు/ గిర్మాజీపేట/కాశీబుగ్గ/గీసుగొండ/ధర్మసాగర్, మే 5 : పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థుల గెలుపు కోరుతూ పార్టీ శ్రేణులు విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా ఆదివారం వరంగల్ 32వ డివిజన్‌లో పల్లం పద్మ ఆధ్వర్యంలో నాయకులు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ వరంగల్ ఎంపీ అభ్యర్థి మారెపల్లి సుధీర్‌కుమార్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ పల్లం రవి, బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు పొగాకు సందీప్, నాయకులు పరదేశి రాజేశ్, మాటేటి శ్యామ్, దస్తగిరి పాల్గొన్నారు. అలాగే, వర్ధన్నపేట మండలంలో ఎంపీపీ అన్న మనేని అప్పారావు ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. దమ్మన్నపేటలో మాజీ ఎంపీపీ నూనె భిక్షపతి ఆధ్వర్యంలో ఉపాధి కూలీలను ఓట్లు అభ్యర్థించారు. అంతేకాకుండా ఇల్లంద, కట్ర్యాల, ఉప్పరపల్లి, నల్లబెల్లి, బండౌతాపురంలో ప్రచారం చేశారు. బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తూళ్ల కుమారస్వామి పాల్గొన్నారు. అలాగే, ఐనవోలు మండలంలోని ఐనవోలు, పున్నేల్, పంథిని, పెరుమాండ్లగూడెం, నర్సింహులగూడెం, రాంనగర్, వనమాలకనపర్తి, నందనం, కొండపర్తి, ముల్కలగూడెంలో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటా ప్రచారం చేశారు. జడ్పీ కోఆప్షన్ ఉస్మాన్ అలీ, సొసైటీ వైస్ చైర్మన్ చందర్‌రావు, ఎంపీటీసీ సోమేశ్వర్‌రావు, మాజీ సర్పంచ్‌లు స్వామి, కొమురయ్య, సదానందం, నాయకులు అశోక్, కుమార్, ఎల్లగౌడ్, అశోక్, దేవదాసు, సుదర్శన్, కుమార్, రాజు, చందర్, రాజు, రమేశ్, పుష్ప, లక్ష్మీ, బాబు పాల్గొన్నారు. వరంగల్ 29వ డివిజన్ అధ్యక్షుడు కొడకండ్ల సదాంత్ ఆధ్వర్యంలో జరిగిన ప్రచార కార్యక్రమంలో బూస శేఖర్, ప్రసాద్, దిలీప్, శ్రీకాంత్, రవి, ఆర్ రమేశ్, రామకృష్ణ, పూజారి సారంగం, బత్తుల వెంకటేశ్వర్లు, భీమరాజు, మైదం కరుణాకర్, జావిద్, రాజ్‌కుమార్ పాల్గొన్నారు. అలాగే, 33వ డివిజన్ పెరుకవాడలో మహిళా నేత మణెక్క ఆధ్వర్యంలో ప్రచారం చేశారు. సుధీర్‌కుమార్ గెలుపు కోసం వరంగల్ 14వ డివిజన్‌లో పార్టీ ఎస్ఆర్‌నగర్ అధ్యక్షుడు పసులాది మల్లయ్య, కేతిరి రాజశేఖర్ బొడ్రాయి, హనుమాన్ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఇంటింటా ప్రచారం చేశారు. కేతిరి సమ్మక్క, అంబాల సత్యం, హైమావతి, నేరెళ్ల సరోజన, చీకటి రవీందర్, పసునూరి సరిత, కన్నం విమల, కొంక వినాకర్, పిట్టల సంజీవ, అందే మదు, ఆరెల్లి రజిత, రాధిక, గౌసియా, అంబాల పద్మ, పద్మ పాల్గొన్నారు. గీసుగొండ మండలం మొగిలిచెర్ల, ధర్మారం, జాన్‌పాక, కీర్తి నగర్ గ్రామాల్లో జరిగిన ప్రచారంలో కార్పొరేటర్లు సుంకరి మనీషా, ఆకుల మనోహర్, డీసీసీబీ డైరెక్టర్ దొంగల రమేశ్, నాయకులు గోలి రాజయ్య, గజ్జి రాజు, ఉజ్వల్, శ్రవణ్, నాగరాజు, రాజు పాల్గొన్నారు. అలాగే, ధర్మసాగర్ మండలంలోని నారాయణగిరి, మల్లక్‌పల్లె, ధర్మసాగర్, శాయిపేట గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు కారు గుర్తుకు ఓటు వేయాలని ప్రజలను అభ్యర్థించారు. మండలాధ్యక్షుడు మునిగెల రాజు, నాయకులు కర్ర సోమిరెడ్డి, బొడ్డు ప్రభుదాస్, చాడ కుమార్, లాల్, బాలు, కొమురయ్య, రమేశ్‌యాదవ్, ప్రతాప్, జుబేదా, రాజమణి, లక్ష్మి, విప్లవ్, వినేశ్ పాల్గొన్నారు.

వర్ధన్నపేట : ప్రచారం చేస్తున్న ఎంపీపీ అన్నమనేని అప్పారావు, బీఆర్ఎస్ నాయకులు

గిర్మాజీపేట : ఇంటింటా ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ 29వ డివిజన్ అధ్యక్షుడు సదాంత్

మొరం తరలిస్తున్న టిప్పర్లు సీజ్

శాయంపేట, మే 5 : అనుమతులకు విరుద్ధంగా మొరం తరలిస్తున్న ఐదు టిప్పర్లు, ఎక్స్‌కవేటర్‌ను సీజ్ చేసినట్లు ఎస్సై ప్రమోద్ ఆదివారం తెలిపారు. మండలంలోని తహరాపూర్‌కు చెందిన గొట్టిముక్కల విష్ణువర్ధన్‌రెడ్డి గ్రామ శివారులోని పోచమ్మ కుంటలో జేసీబీతో మట్టి తీసేందుకు అనుమతి తీసుకున్నాడు. అయితే, నిబంధనలకు విరుద్ధంగా హిటాచీ వాహనంతో మొరం తీసి తరలిస్తుండగా ఇరిగేషన్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ గిరిధర్‌కు సమాచారం వచ్చినట్లు తెలిపారు. అనుమతులకు విరుద్ధంగా భారీ టిప్పర్లలోగా మొరాన్ని తరలిస్తున్నట్లు గుర్తించి విష్ణువర్ధన్‌రెడ్డి, టిప్పర్ డ్రైవర్లపై కేసు నమోదు చేసి టిప్పర్లు, హిటాచీ వాహనాన్ని సీజ్ చేసినట్లు ఎస్సై తెలిపారు

అభివృద్ధిపై కాస్తయినా సోయి ఉందా?

ఎమ్మెల్యే దొంతిని ప్రశ్నించిన పెద్ది

చెన్నారావుపేట, మే 5: నర్సంపేట నియోజకవర్గ అభివృద్ధిపై ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డికి కాస్తయినా సోయి ఉందా? అని మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి ప్రశ్నించారు. మండలంలోని బోజెర్వు, పాపయ్యపేట, ఎల్లాయగూడెం, జల్లి, అమీనాబాద్, ఖాదర్‌పేట, చెన్నారావుపేట, కోనాపురం, ఉప్పరపల్లిలో మహబూబాబాద్ ఎంపీ అభ్యర్థి మాలోత్ కవితను గెలిపించాలని కోరుతూ ఆదివారం ఆయన పార్టీ శ్రేణులతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. విషపు ప్రచారాలు, బోగస్ హామీలతో కాంగ్రెస్ అధికారం చేపట్టిందని విమర్శించారు. నర్సంపేట అభివృద్ధిపై దొంతికి కనీస అవగాహన లేక రూ.వంద కోట్ల అభివృద్ధి పనులను నిలిపివేశాడని ఆరోపించారు. ముఖ్యమంత్రితో ఉన్న విభేదాల కారణంగా అభివృద్ధిని అటకెక్కించాడన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీయాలంటే బీఆర్ఎస్ అభ్యర్థులను ఎంపీలుగా గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల ఇన్‌చార్జి రాయుడి రవీందర్‌రెడ్డి, జడ్పీటీసీ పత్తినాయక్, నాయకులు మాజీ ఎంపీపీ జక్క అశోక్, బాల్లె వెంకన్న, బుర్రి తిరుపతి, పీఏసీఎస్ చైర్మన్ మురహరి రవి, తూటి శ్రీనివాస్, బోడ బద్దూనాయక్, భూక్యా శ్రీనివాస్, అనుముల కుమారస్వామి పాల్గొన్నారు. అనంతరం నెక్కొండకు బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు చల్లా చెన్నకేశవరెడ్డి తల్లి పూలమ్మ(93) మృతి చెందగా, ఆమె కుటుంబాన్ని పెద్ది సుదర్శన్‌రెడ్డి పరామర్శించారు. కాగా, నల్లగొండ, ఖమ్మం, వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ బీఆర్ఎస్ అభ్యర్థి ఏనుగుల రాకేశ్‌రెడ్డి ఆదివారం మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించారు. ఎన్నికల్లో తనకు పూర్తి సహకారం అందించాలని కోరారు. ఈ సందర్భంగా రాకేశ్‌రెడ్డికి పెద్ది శుభాకాంక్షలు తెలిపారు.

మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి

బీఆర్ఎస్ గెలుపునకు కలిసి పనిచేద్దాం

మాట్లాడుతున్న నన్నపునేని నరేందర్

కరీమాబాద్, మే 5: పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలుపునకు మనమంతా కలిసి కట్టుగా పని చేద్దామని మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ పిలుపునిచ్చారు. ఆదివారం 42వ డివిజన్‌లో మాజీ కార్పొరేటర్ కొంతం తార ఆధ్వర్యంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. వరంగల్ ఎంపీ అభ్యర్థి మారెపల్లి సుధీర్‌కుమార్ గెలుపునకు కృషి చేయాలని కోరారు. అనంతరం 40వ డివిజన్ కార్పొరేటర్ మరుపల్ల రవిని ఉర్సులోని ఆయన నివాసంలో కలిసి పరామర్శించారు. అలాగే, రంగశాయిపేటకు చెందిన పాల రంజిత్ బీఆర్ఎస్‌లో చేరారు. ఆయనను నన్నపునేని ఆహ్వానించారు.

'పట్టించుకోని ప్రభుత్వాలకు బుద్ధి చెప్పాలి'

సమావేశంలో మాట్లాడుతున్న మైనార్టీ నాయకులు

హనుమకొండ చౌరస్తా, మే 5 : ముస్లింలను పట్టించుకోని కేంద్ర, రాష్ట్ర, ప్రభుత్వాలకు ఓటుతో బుద్ధి చెప్పాలని బీఆర్ఎస్ ఉమ్మడి వరంగల్ జిల్లా మైనార్టీ సెల్ నాయకులు సయ్యద్ మసూద్, ఖుద్దూస్, మహ్మద్ నయీముద్దీన్ అన్నారు. బీఆర్ఎస్ జిల్లా కార్యాలయంలో వారు మాట్లాడారు. మైనార్టీలకు క్యాబినెట్‌లో చోటు కల్పించని దుర్మార్గుడు రేవంత్ రెడ్డి అని, మోదీ మేరా బడా భాయ్ అన్న రేవంత్‌కు తలకాయ లేదన్నారు. బీజేపీ-కాంగ్రెస్ రెండూ ఒక్కటేనని, బీజేపీ బీఆర్ఎస్ మధ్యనే పోటీ ఉందన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం రంజాన్, బక్రీద్ సందర్భంగా అన్ని వస్తులతో పాటు బట్టల పంపిణీ చేసేదని వివరించారు. మతం పేరుతో దేశంలో బీజేపీ చిచ్చు పెడుతుందన్నారు. ముస్లింల అభ్యున్నతికి తోడ్పాటునందించిన బీఆర్ఎస్‌కు ఓటు వేయాలని వారు అభ్యర్థించారు. సెక్యులర్ పార్టీ కేవలం బీఆర్ఎస్ మాత్రమేనని స్పష్టం చేశారు. మహమూద్, ఖలీల్, మౌలానా, జెబా, హబీబ్, అష్జల్, సలీల్, హజీద్ ఉన్నారు.

బోగస్ హామీలతో గెలిచిన కాంగ్రెస్ : మాజీ ఎమ్మెల్యే చల్లా

ఆత్మకూరు, మే 5 : కాంగ్రెస్ పార్టీ బోగస్ హామీలతో ప్రజలకు అరచేతిలో వైకుంఠం చూపెట్టి గెలిచిందని మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి విమర్శించారు. ఆదివారం అగ్రంపహాడ్, అక్కంపేట, నాగయ్యపల్లి, లింగమడుగుపల్లి, పెద్దాపురం, కామారం గ్రామాల్లో బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. వచ్చిందన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారెంటీల్లో ఒకటి కూడా అమలు కాలేదన్నారు. రూ.4వేల పెన్షన్ రాలేదన్నారు. కల్యాణలక్ష్మి కింద తులం బంగారం ఇవ్వలేదని, కరెంటు కోతలు మాత్రం పెరిగాయన్నారు. కేసీఆర్ సీఎంగా ఉన్నప్పుడు ఈ బాధలు లేవని తెలిపారు. కాంగ్రెస్ మోసాలు, బీజేపీ కుట్రలను ప్రజలకు వివరించాలని కార్యకర్తలకు సూచించారు. బీఆర్ఎస్ అభ్యర్థి సుధీర్‌కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. సమావేశంలో ఎంపీపీ కాగితాల శంకర్, వైస్ ఎంపీపీ జాకీర్ అలీ, ఎంపీటీసీల ఫోరం మండలాధ్యక్షుడు పోలం కృపాకర్‌రెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు రామకృష్ణ, శీలం సాంబయ్య, రవియాదవ్, రాయరాకుల రవీందర్, రాజు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి

బండి ఎంపీగా ఆర్వోబీ ఎందుకు పూర్తి చేయలే..

మంత్రి పొన్నం ప్రభాకర్

కమలాపూర్/ఎల్కతుర్తి, మే 5 : మంగళసూత్రం అమ్ముకుని 2019లో కరీంనగర్ ఎంపీ అభ్యర్థిగా ఎన్నికల్లో పోటీ చేసిన బండి సంజయ్‌కి వందల కోట్లు ఎలా వచ్చాయో చెప్పాలని మంత్రి పొన్నం ప్రభాకర్ డిమాండ్ చేశారు. ఆదివారం కమలాపూర్‌తోపాటు ఎల్కతుర్తిలో కాంగ్రెస్ కరీంనగర్ ఎంపీ అభ్యర్థి వెలిచాల రాజేందర్‌రావుతో కలిసి రోడ్‌షో చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బండికి రూ.25 కోట్లు మంజూరైతే కేవలం రూ.5కోట్లు మాత్రమే ఖర్చు పెట్టారని ఆరోపించారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడి పదవి ఎందుకు ఊడిపోయిందో బండి సంజయ్ చెప్పాలని, రాముడి ఫొటో పెట్టుకుని అక్షింతలు పట్టుకుని బీజేపీ ప్రచారం చేస్తున్నందని మండిపడ్డారు. ఒడితల ప్రణవ్, ఎలిగేటి ఇంద్రసేనారెడ్డి, తుమ్మేటి సమ్మిరెడ్డి పాల్గొన్నారు.

'బీజేపీ వస్తే మత విద్వేషం పెరిగిపోతుంది'

హనుమకొండ చౌరస్తా, మే 5 : కేంద్రంలో మళ్లీ బీజేపీ అధికారంలోకి వస్తే మత విద్వేషం పెరిగిపోతుందని ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి అన్నారు. ఆదివారం గోకుల్ జంక్షన్, పెగడపల్లి డబ్బాలు, హనుమాన్ నగర్ జంక్షన్ వద్ద కార్నర్ మీటింగ్ నిర్వహించారు. బీజేపీకి తెలంగాణ అంటే గిట్టదు.. పదేళ్లలో రాష్ట్రానికి అది చేసింది ఏమీ లేదని నాయిని అన్నారు. భూ కబ్జాలు, రియల్ ఎస్టేట్ దందాలు చేసే అరూరిని గెలిపిస్తే ఎలాంటి పరిస్థితులు వస్తాయో ఆలోచించాలని వరంగల్ ఎంపీ అభ్యర్థి కడియం కావ్య అన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్ పోతుల శ్రీమన్నారాయణ, మాజీ కార్పొరేటర్లు తాడిశెట్టి విద్యాసాగర్, వీరగంటి రవీందర్, నాగరాజు పాల్గొన్నారు.

భూ కబ్జాదారులకు బుద్ధి చెప్పాలి: కడియం

ఐనవోలు, మే 5: వర్ధన్నపేటలో భూకబ్జాలకు పాల్పడిన అరూరి రమేశ్‌కు ప్రజలు బుద్ధి చెప్పాలని స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి కోరారు. పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా వెంకటాపురంలో ఏర్పాటు చేసిన కార్నర్ మీటింగ్‌కు టీపీసీసీ కార్యదర్శి సింగపురం ఇందిరాతో కలిసి ఆయన హాజరై య్యారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ తెలంగాణకు అన్యాయం చేసిందన్నారు. రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, స్టీల్ ఫ్యాక్టరీ ఇవ్వలేదని విమర్శించారు. పేదల పొట్టగొట్టి ఉన్నవాళ్లకు దేశ సంపదను దోచిపెడుతున్నదని ఆరోపించారు.

'పాప సమాచారం తెలుపాలి'

దామెర, మే 5 : మండలంలోని ఊరుగొండ పెద్ద చెరువు వద్ద వదిలేసిన పాప సంపూర్ణ ఆరోగ్యంతో ఉందని ఎస్సై కొంక అశోక్ ఆదివారం తెలిపారు. ఎంజీఎం దవాఖానలో పాపకు అందుతున్న చికిత్స గురించి ఎస్సై వైద్యులను అడిగి తెలుసుకున్నారు. పాపకు సంబంధించిన సమాచారం తెలిస్తే వెంటనే పోలీస్‌స్టేషన్‌లో సమాచారం అందించాలని కోరారు.

గాలివాన బీభత్సం..

భీమదేవరపల్లి, మే 5 : మండలంలోని ముత్తారం, హవల్దార్‌పల్లి, ముస్తఫాపూర్ గ్రామాల్లో ఆదివారం కురిసిన అకాల వర్షానికి అన్నదాతలకు అపార నష్టం వాటిల్లింది. హవల్దార్ పల్లి గ్రామంలో గాలి దుమారానికి కత్తుల కుమారస్వామి ఇంటి రేకులు లేచి పడ్డాయి. గాలివాన బీభత్సానికి నేలరాలిన మామిడి తోటల రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని బాధితులు కోరారు.

నిద్రమత్తులో కిందపడి వెయిటర్ మృతి

కుమార్(ఫైల్)

నెక్కొండ, మే 5 : నిద్రమత్తులో డాబా పైనుంచి కిందపడి వెయిటర్ మృతి చెందినట్లు ఎస్సై మహేందర్ తెలిపారు. చెన్నారావుపేట మండలం లింగగిరి గ్రామానికి చెందిన దాసరి కుమార్(33) నెక్కొండలోని అశ్విని బిర్యాని పాయింట్‌లో వెయిటర్‌గా పని చేస్తున్నాడు. నిర్వాహకుడు బానోత్ ఏరియా శనివారం రాత్రి బిర్యాని పాయింట్‌ను మూసి ఇంటికి వెళ్లాడు. ఆలస్యమైనప్పుడల్లా కుమార్ అక్కడే పడుకునేవాడు. ఈ క్రమంలో బిల్డింగ్ పైన నిద్రించిన అతడు అర్ధరాత్రి మూత్రవిసర్జన కోసం లేచి నిద్రమత్తులో మెట్లనుకొని దిగబోయి డాబా పైనుంచి కిందపడి అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడి తండ్రి వీరయ్య ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేపట్టినట్లు ఎస్సై చెప్పారు. ఘటనా స్థలాన్ని సీఐ చంద్రమోహన్ సందర్శించారు.

పురుగుల మందు తాగి వ్యక్తి ఆత్మహత్య

లింగయ్య(ఫైల్)

ఐనవోలు, మే 5: క్రిమిసంహారక మందు తాగి వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న ఘటన మండలంలో జరిగింది. ఎస్సై రవి కథనం ప్రకారం.. గర్మిళ్లపల్లికి చెందిన బాల బోయిన లింగయ్య(48) కడుపు నొప్పితో బాధపడుతున్నాడు. ఈ క్రమంలో ఆదివారం నొప్పి భరించలేక తన వ్యవసాయ బావి వద్ద క్రిమిసంహారక మందు తాగాడు. గమనించిన కుటుంబ సభ్యులు చికిత్స కోసం దవాఖానకు తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందాడు. మృతుడికి భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. మృతుడి కుమారుడు అజయ్ ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్న ఎస్సై తెలిపారు.

ఆర్థిక ఇబ్బందులతో కూలీ..

రామస్వామి(ఫైల్)

ఐనవోలు, మే 5: ఆర్థిక ఇబ్బందులతో వ్యవసాయ కూలీ ఆత్మహత్య చేసుకున్న ఘటన మండలంలో జరిగింది. ఎస్సై అనిల్‌కుమార్ కథనం ప్రకారం.. పున్నేల్ గ్రామానికి చెందిన సుదనబోయిన రామస్వామి(58) తన 20 గుంటల భూమిలో వ్యవసాయంతోపాటు కూలీ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. ఇటీవల రామస్వామి ప్రమాదవశాత్తు పడిపోవడంతో చేయి విరిగింది. కాళీగా ఉంటుండడంతో కుటుంబ పోషణ భారమైంది. దీంతో మనస్తాపం చెందిన అతడు శుక్రవారం రాత్రి ఇంట్లో ఎలుకల మందు తాగాడు. కుటుంబ సభ్యులు ఎంజీఎం దవాఖానకు తరలించగా చికిత్స పొందుతూ శనివారం రాత్రి మృతి చెందాడు. మృతుడి కుమారుడు నాగరాజు ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్న ఎస్సై తెలిపారు.

వ్యవసాయ భూమిలో గుర్తుతెలియని మృతదేహం

కాశీబుగ్గ, మే 5: ఆరెపల్లి శివారులోని ప్రతిమ క్యాన్సర్ హాస్పిటల్ వెనుక వ్యవసాయ భూమిలో గుర్తుతెలియని మహిళ మృతదేహం ఉన్నట్లు ఎనుమాముల సీఐ పులి రమేశ్‌గౌడ్ తెలిపారు. మృతురాలు సుమారు 65 నుంచి 70 ఏళ్ల వయస్సు కలిగి ఉంటుందని పేర్కొన్నారు. వివరరాలకు 8712685120, 8712685288 నంబర్లలో సంప్రదించాలని సూచించారు.

Form C-1

(For Candidate publish in Newspapers, TV.)

Declaration about criminal cases.

(As per the judgment dated 25th September, 2018, of Hon'ble Supreme Court in WP (Civil) No. 536 of 2011 (Public interest Foundation & Ors. Vs. Union of India & Anr.)

Name and address of candidate**: MALOTH KAVITHA, W/o Bhadrunayak, Aged 44 Years, Resident of H.No.6-1-94/6/D, Kondapally Gopal Rao Nagar, Kankar Boad, Mahabubabad Town, Mahabubabad District, Telangana- 506101.**

Name of political party **: BHARAT RASHTRA SAMITHI (BRS)**

(Independent candidates should write " Independent" here)

Name of election **: General Elections to House of People - 2024.**

Name of Constituency **:16-MAHABUBABAD (ST) PARLIAMENTARY CONSTITUENCY, TELANGANA**

I, **MALOTH KAVITHA** a candidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedents:

Sl No.	(A) Pending cases			
	Name of Court	Case No. and Dated	Status of Case(s)	Section (s) of Acts concerned and brief description of offence(s)
1)	CC NO.23/2016 SPL. JFCM(PCR) COURT AT WARANGAL	FIR NO.121 OF 2014, Police station: BODRAI GOLLAGUDEM, GUDUR, MAHABUBABAD DIST.	Case is under investigation.	U/S.171(e)(f) 188 R/w. 34 IPC Sec. 127(a) RP Act. It is alleged that the candidate distributed money to voters and violated Model Code of conduct.
2)	Not Applicable	FIR NO.53 OF 2024 Police Station:DUMMUGUDEM, BHADRADI KOTHAGUDEM DISTRICT	Case is under investigation.	U/S.188,171(C) Of IPC. It is alleged that the candidate attended a meeting without prior permission and violated Model Code of conduct.

(B) Details about cases of conviction for criminal offences

Sl No.	Name of Court & date(s) of order(s)	Description of offences(s) & punishment imposed	Maximum Punishment Imposed
1	-Not Applicable-	-Not Applicable-	-Not Applicable-
2	-Not Applicable-	-Not Applicable-	-Not Applicable-

Sd/-
MALOTH KAVITHA

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

సెప్టిక్ ట్యాంక్ క్లీనర్

SepTeK